అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..




దేవాదులపై రాజకీయ రగడ

నీటి విడుదలకు ఆదేశించిన ఎమ్మెల్యే యశస్విని

మరునాడే నీటి విడుదల పేరుతో ఎర్రబెల్లి పాదయాత్ర

5లో.


WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని

అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 2 సంచిక -119 శనివారం 19 జూలై 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




## పాలమూరు ప్రాజెక్టులను పూర్తిచేసి చూపిస్తా...

**కొల్హాపూర్,జులై18(జర్నలిస్ట్ వార్త):** పదేళ్లపాటు తానే అధికారంలో ఉంటానని, పాలమూరుప్రాజెక్టులను పూర్తి చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేయడంలో తన నిబద్ధతను ప్రకటించారు. ఈ ప్రాజెక్టుతోపాటు- దిండి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి కీలక ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ఖండించారు. మిగతా2లో...

మరో పదేళ్లు మాదే అధికారం

రాయలసీమ లిఫ్టు చంద్రబాబు రద్దు చేసుకోవాల్సిందే


పాలమూరును పచ్చగా చేసి చూపించే బాధ్యత తీసుకున్నా

ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం

మహిళలను కోటీశ్వరులను చేసే పనిలో ఉన్నాం

ఎస్సీ వర్గీకరణను అమలు చేసి చూపాం

కొల్హాపూర్ పర్యటనలో సిఎం రేవంత్ ఉద్ఘాటన





## పదేళ్లుగా మా బావను వెంటాడుతున్నారు

- రాబర్ట్ వాద్రాపై కేసులో రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ, జులై18(జర్నలిస్ట్ వార్త):** గత పదేళ్లుగా ఈ కేంద్ర ప్రభుత్వం తన బావ రాబర్ట్ వాద్రాను మోడీ ప్రభుత్వం వెంటాడుతూనే ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొ న్నారు. దురుద్దేశంతో, రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్ వాద్రా, ప్రియాంకల కుటుంబానికి తాను అండగా ఉంటానని రాహుల్ హామీ ఇచ్చారు. ఈసందర్భంగా వీటిని తట్టుకునే ధైర్యం వారందరికీ ఉందని, నిజం ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఓ భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడిన కేసులో రాబర్ట్ వాద్రా పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీటు దాఖలు చేసింది. తెలిసిందే. దీనిపైనే శుక్రవారం రాహుల్ ఎక్స్ వేదికగా స్పందించారు. గత పదేళ్లుగా ఈ ప్రభుత్వం తన బావను వెంటాడుతూనే ఉందని రాహుల్ మండిపడ్డారు. ఈ తాజా ఛార్జిషీటు కూడా మిగతా2లో...



2లో

## ప్రాజెక్టుల నిర్వహణకు ప్రత్యేక దృష్టి: భట్టి

## వేగంగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు


పరిశీలనకు వస్తున్న మంత్రి అశ్వినీ వైష్ణవ్

యాదగిరిగుట్ట వరకు ఎంఎంటిసి పొడిగింపునకు ఆమోదం

మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,జులై18(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ విమానాశ్రయానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర పట్టణాల్లో విమానాశ్రయాలు లేవు. కేంద్రం ఎన్నిసార్లు అడిగినా గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కేంద్రం వేగంగా పూర్తి చేస్తోంది. కాజీపేట యూనిట్‌ను కోచ్, వ్యాగన్ల నుంచి ఇంజిన్ల తయారీ వరకు విస్తరిస్తున్నామని అన్నారు. మిగతా2లో...





## ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు ఎన్‌కౌంటర్

- ఆరుగురు మావోలు హతమైనట్లు ప్రకటన

**హైదరాబాద్,జులై18(జర్నలిస్ట్ వార్త):** ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. నారాయణ్‌పూర్ జిల్లాలోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మిగతా2లో...



2లో

## టిడిపికి అశోక్ గజపతిరాజు రాజీనామా..!

## ఒక్క కేసులోనూ ఆధారం చూపడం లేదు

లేనిపోని ఆరోపణలతో డైవర్షన్ పాలిటిక్స్

సిఎం రేవంత్‌పై కెటిఆర్ మరోమారు విమర్శలు



**హైదరాబాద్,జులై18(జర్నలిస్ట్ వార్త):** తనపై టన్నుల కొద్దీ కేసులు పెట్టారని.. చివరికి గుండు సూదంత ఆధారం చూపలేదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఖమ్మంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన పార్టీ నేతలతో కలిసి మాట్లాడారు. ధైర్యం ఉంటే ఏం ఆధారాలు ఉన్నాయో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. దుబాయ్‌లో ఎవరో చనిపోతే నాకేం సంబంధం. దురలవాట్లకు ప్రజలు దూరంగా ఉండాలి. నేను జీవితంలో ఏనాడూ సిగరెట్ కూడా తాగలేదు. సీఎం రేవంత్‌రెడ్డి నాపై ఎన్నో ఆరోపణలు చేశారు. నేను ఏం చేసినా.. బాజాప్తా చేస్తా. నేను ఏపీ మంత్రి లోకేశ్‌ను కలవలేదు.. ఒక వేళ కలిసినా తప్పేంటి? నారా లోకేశ్ నాకు మిగతా2లో...

## హైడ్రా చర్యలతో అనేక చెరువులకు రక్షణ


ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం

స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుంది

బతుకమ్మ కుంట వద్ద వార్షికోత్సవ వేడుకల్లో కమిషనర్ రంగనాథ్



**హైదరాబాద్,జులై18(జర్నలిస్ట్ వార్త):** హైడ్రా ద్వారా అనేక చెరువులను కాపాడామని, చెరువులను కాపాడాలనే ఉద్దేశంతో మొదట్లో తాము చాలా దూకుడుగా వ్యవహరించామని హైడ్రా కమిషనర్ ఎవి రంగనాథ్ తెలిపారు. హైడ్రా ఏర్పాటు- చేసి నేటికి ఏడాది పూర్తి అయిందని అన్నారు. అంబర్ పేట బతుకమ్మకుంట దగ్గర హైడ్రా ప్రథమ వార్షికోత్సవం జరిగింది. ఈ వార్షికోత్సవంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన పాల్గొన్నారు. తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించు కొని హైదరాబాద్ అంబర్‌పేటలోని బతుకమ్మకుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి పెద్దఎత్తున మానవహారం నిర్వహించారు. హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, కాంగ్రెస్ నేత వి.హనుమంతరావుతో పాటు- స్థానికమిగతా2లో...



## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

- లోతట్టు ప్రాంతాలు జలమయం

**హైదరాబాద్,జులై18(జర్నలిస్ట్ వార్త):** నగరంలో శుక్రవారం మధ్యాహ్నం నుంచి భారీ వర్షం కురిసింది. మిగతా2లో...

# పాలమూరు ప్రాజెక్టులను పూర్తిచేసి చూపిస్తా...

(మొదటి పేజీ తరువాయి)

ఉంటానని రేవంత్ పేర్కొన్నారు. ఈ పాలమూరు బిడ్డే తెలంగాణను ప్రజా ప్రభుత్వంతో నడిపిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి నేర్చుకోవాలని ఆయన సవాల్ విసిరారు. నీకు దుఃఖ మొస్తే ఏడ్చినా, బావిలో దూకినా, నీ ఇష్టం. కానీ తెలంగాణ ప్రజల కోసం మేము చేసే మంచి పనులను చూస్తూ ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పాలమూరు ప్రాంతం సస్యశ్యామలంగా మారి, రైతుల జీవనోపాధికి బలమైన ఆధారంగా నిలుస్తాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని జటప్రోలులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా, పాలమూరు ప్రాంత అభివృద్ధికి కొత్త ఊపిరి లభించింది. ఈ సందర్భంగా రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన జరిగింది. ఈ స్కూల్ విద్యార్థులకు ఆధునిక విద్య, సౌకర్యాలతో ఉజ్వల భవిష్యత్తును అందించనుంది. ఈ సందర్భంగా కొల్లాపూర్ అభివృద్ధికి అవసరమైన నిధులను పూర్తిగా అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డిసెంబర్‌లోగా భూసేకరణ పూర్తి చేసి, కృష్ణా జలాలను పొలాలకు తీసుకొస్తామని అన్నారు. మా పొలాల్లో కృష్ణా నీళ్లు పారుతుంటే, కొందరు దీనిని ఓర్చుకోలేకపోతున్నారు. కేసీఆర్ లాంటి వాళ్లు విషం చిమ్ముతున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు. పాలమూరు పచ్చగా మారితే, రైతులు సంతోషంగా ఉంటారని, అది కొందరికి కడుపుమంటగా ఉందని రేవంత్ అన్నారు. పాలమూరు పచ్చగా మారాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లక్ష్యం కోసం కృషి చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. పాలమూరు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. రైతులకు రుణమాఫీ, మహిళలకు సాధికారత, ప్రాజెక్టుల పూర్తితో పాలమూరు కొత్త ఒరవడిని సాధిస్తుందని రేవంత్ హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసినట్లు- సీఎం రేవంత్ తెలిపారు. 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేశామని, వరి పండించిన రైతులకు బోనస్ కూడా ఇస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు ఉండదని కొందరు అన్నారు. కానీ, మేం 24 గంటలు ఉచిత కరెంటు- ఇస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, వెయ్యి బస్సులకు మహిళలను యజమానులుగా చేశామని అన్నారు. రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంక్‌లకు యజమానులుగా, సోలార్ విద్యుత్ కాంట్రాక్టులు ఇచ్చి మహిళలను సాధికారత వైపు నడిపిస్తున్నామని వివరించారు. కేసీఆర్ తన బిడ్డకు బంజారాహిల్స్‌లో బంగ్లా కట్టించారు. కానీ మా ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. కేసీఆర్ హయాంలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ హామీలు నెరవేరలేదని రేవంత్ విమర్శించారు. వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కేసీఆర్ చెప్పి, ఎందుకు చేయలేదన్నారు. దళిత బిడ్డలు చదువుకుంటే, రాజ్యాలు ఏలితే కొందరికి దుఃఖం వస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ కులాల వర్గీకరణ చేసి న్యాయం చేసిందని రేవంత్ తెలిపారు. 2035 నాటికి తెలంగాణను ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు.

# వేగంగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్ కూడా రూ.200 కోట్లతో ప్రారంభమై మరో రూ.200 కోట్లు- పెరిగింది. కాజీపేట రైల్వే పరిశ్రమతో దాదాపు 3వేల ఉద్యోగాలు వస్తాయి. రాష్ట్రానికి అనేక కొత్త రైళ్లు మంజూరు అవుతున్నాయి. జోధ్‌పూర్, కచ్, అహ్మదాబాద్‌కు నేరుగా రైలు సర్వీసులు వస్తాయి. ఎంఎంటీఎస్‌ను యాదగిరిగుట్ట వరకు విస్తరించాలని నిర్ణయించాం. ఎంఎంటీఎస్ విస్తరణకు టెండర్లు పూర్తయ్యాయని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆ నాటి ప్రధాని పీవీ నరసింహారావు హయాం నుంచి వరంగల్‌లో కోచ్ ఫ్యాక్టరీ కావాలని అనేక పోరాటాలు జరిగాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తుచేశారు. కోచ్ ఫ్యాక్టరీ సమస్య పరిష్కారం కాబోతుందని తెలిపారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కి ప్రధాని మోదీ భూమి పూజ చేశారని.. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ 60 శాతం పనులు పూర్తి అయ్యాయని అన్నారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శనివారం రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనుల పురోగతిని పరిశీలిస్తారని చెప్పారు. రైలు ఇంజన్, కోచ్, వ్యాగన్స్ ఉత్పత్తి అయ్యేలా ప్లాన్ చేస్తున్నామని.. ముందుగా రైలు ఇంజన్ తయారీ చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి అన్నారు. రాదు అనుకున్న పరిశ్రమను మోదీ తెలంగాణకు ఇచ్చారని చెప్పుకొచ్చారు. వరంగల్‌కు మెగా టెక్స్ టైల్ పార్క్ తీసుకురావడం జరిగిందన్నారు. హైదరాబాద్‌తో పాటు- వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పాలకులు మాత్రం హైదరాబాద్ చుట్టే ఆలోచన చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. వరంగల్ విమానాశ్రయానికి భూమి సేకరించి ఇవ్వాలని కేసీఆర్‌కు అనేక లేఖలు రాసినట్లు- తెలిపారు. కేసీఆర్ రాళ్లు వేయడం, విమర్శించడం తప్ప.. భూమి సేకరించి ఇవ్వలేదని విమర్శించారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ వచ్చే ఏడాది ఉత్పత్తి ప్రారంభించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. వరంగల్‌లో ఆధునికమైన కోచ్‌లు తయారు చేసే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. సుమారు మూడు వేల మందికి ఉపాధి అవకాశం దొరుకుతుందన్నారు. ఇక్కడ నివసించే రాజస్థాన్ ప్రజలు రైలు కావాలని కోరుతున్నారని.. రాజస్థాన్‌కు -ట్రైన్ ప్రారంభిస్తున్నామన్నారు. ఎంఎంటీఎస్ రెండో పేజ్ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందానికి కట్టుబడి లేదని అన్నారు. యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్‌ను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. కొమురవెల్లి రైల్వే స్టేషన్ జనవరిలో భక్తులకు అంకితం చేస్తామని తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కూడా వచ్చే సంవత్సరం ప్రజలకు అంకితం చేస్తామని ప్రకటించారు. కాచిగూడ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు.కేంద్రానికి జోక్యం చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసిందని.. ఇద్దరు ముఖ్యమంత్రుల సమావేశాన్ని బీఆర్ఎస్ తప్పు పట్టడం ఏంటి అంటూ ప్రశ్నించారు. ఒక రాష్ట్రానికి అనుకూలంగా.. మరొక రాష్ట్రానికి వ్యతిరేకంగా తీర్పు ఇవ్వరన్నారు. కృష్ణా, గోదావరి జలాలపైన ఇద్దరు ముఖ్యమంత్రులు వేరు వేరు ఎజెండాలతో వచ్చారని చెప్పారు. గోదావరి జలాల వినియోగంపైన రేవంత్ రెడ్డి ఏదైనా కార్యాచరణ రూపొందించారా అని ప్రశ్నించారు. కేంద్రాన్ని, మోదీని విమర్శించడమే పనిగా పెట్టు-కున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాలకు న్యాయం చేయాలనేదే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. యూరియా కొరత లేకుండా చూసే బాధ్యత కేంద్రానిదన్నారు. బ్రిటీ-ష్ కాలంలో ఉన్న రిజర్వేషన్లను ముస్లిం రిజర్వేషన్లు ఎట్లా అవుతాయని అడిగారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ ముస్లింల పేరు మీద పది శాతం రిజర్వేషన్ ఇచ్చిందన్నారు. పది శాతం పోతే బీసీలకు దక్కేది 32 శాతం మాత్రమే అని అన్నారు. దీనివల్ల బీసీలకు మేలు జరుగుతుందా.. అన్యాయం జరుగు తుందా ఆలోచించాలన్నారు. మతపరమైన రిజర్వేషన్లు పక్కన పెట్టి బీసీలకే ఇవ్వాలనదే బీజేపీ విధానమని స్పష్టం చేశామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు

# ఒక్క కేసులోనూ ఆధారం చూపడం లేదు

(మొదటి పేజీ తరువాయి)

మంచి మిత్రుడు.. ఆయనతో సత్సంబంధాలు ఉన్నాయి. ఆయన పక్క రాష్ట్రం మంత్రి.. నాకు తమ్ముడి లాంటి వారు. డైవర్షన్ పాలిటిక్స్ తప్ప.. రేవంత్‌రెడ్డి 20 నెలల్లో చేసింది శూన్యం. నా విషయంలో ఓసారి డ్రగ్స్ అంటారు, ఓ సారి కార్ రేసింగ్ అంటున్నారు. రేవంత్‌రెడ్డి వల్ల యూట్యూబర్లకు మినహా ఎవరికీ లాభం చేకూరలేదు. గాసిప్‌ల మాయలో పడి.. ఆరు గ్యారంటీలను మర్చిపోదామా? బనకచర్ల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి అడ్డంగా దొరికిపోయారు. దిల్లీ భేటీ అజెండాలో బనకచర్ల అంశమే లేదన్నారు. దిల్లీ కేంద్రంగా రాష్ట్రానికి మరోసారి ద్రోహం చేశారు. చంద్రబాబుతో చీకటి ఒప్పందం చేసుకున్నారు. 420 హామీల విషయంలో కాంగ్రెస్‌తో ఫుట్‌బాల్ ఆడటం ఖాయం అని కేటీఆర్ అన్నారు. శక్రవారం కెటిఆర్ ఖమ్మం జిల్లాలో పర్యటించారు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ కార్యకర్తలతో ఏర్పాటు- చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయిస్తున్నారని ఆరోపించారు. తన ముఖ్యమంత్రి సీటుకు ఎసరు పెడుతున్నారనే భయంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఫోన్లు ట్యాప్ చేయించడం లేదా? అని ప్రశ్నించారు. దమ్ముంటే రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే ఆధారాలతో సహా అన్నీ బయటపెడతా అని అన్నారు. రేవంత్ ప్రెస్‌మీట్‌కు యువత దూరంగా ఉండాలను సూచించారు. రేవంత్ పిరికి సన్నాసాని.. చర్చకు రమ్మంటే పారిపోతున్నాడని ఫైరయ్యారు. రేవంత్‌రెడ్డి మానసిక రుగ్మతతో బాధపడుతున్నారని... చిట్‌చాట్‌లో చిల్లర మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్‌లా తాను దొంగను కాదని.. సంచులు మోయలేదని అన్నారు. బనకచర్లపై చంద్రబాబును కలవబోనని చెప్పి.. ఢిల్లీలో కలిసి దొరికారని అన్నారు. గోదావరి జలాలను చంద్రబాబుకు అప్పజెప్పి తెలంగాణకు ద్రోహం చేశారని మండిపడ్డారు. ఢిల్లీలో దొరికిన దొంగ అటెన్షన్ డైవర్షన్ కోసమే పిచ్చివాగుడు వాగుతున్నదని సీఎంపై నిప్పులు చెరిగారు. రేవంత్‌రెడ్డి తప్పు చేస్తే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

# హైడ్రా చర్యలతో అనేక చెరువులకు రక్షణ

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వారందరితో నీటి వనరుల పరిరక్షణపై హైడ్రా ప్రతిజ్ఞ చేయించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బతుకమ్మ సంబురాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని తెలిపిన రంగనాథ్.. అందుకు అనుగుణంగా బతుకమ్మ కుంటను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు- వివరించారు. ఈ సందర్భంగా ఆయన మీడి యాతో మాట్లాడుతూ..దూకుడుగా వ్యవహరి ంచడంతో చెరువుల ఆక్రమణలు తగ్గాయని, భావితరాలకు భవిష్యత్ ఇవ్వడానికే హైడ్రా ఉందని తెలియజేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సామాజిక కోణంలో పేదల ఇళ్లు కూల్చడం లేదని చెప్పారు. కబ్జాలు చేసిన వారే హైడ్రాపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సెప్టెంబర్ 21న బతుకమ్మ కుంటను సిఎం ప్రారంభించనున్నారు. హైడ్రా అంటే డిమాలిషన్ డెవలప్ మెంట్ అని ఇప్పటిదాకా వెలుగులోకి వచ్చిన బతుకమ్మకుంట శాంపిల్ మాత్రమే అని అన్నారు. త్వరలో ఎన్నో బతుకమ్మ కుంటలు వెలుగులోకి వస్తాయని రంగనాథ్ పేర్కొన్నారు. ఏడాదిలో హైడ్రాకు ఎన్నో మంచి, చెడు అనుభవాలు ఎదురయ్యాయి. విపత్తుల నిర్వహణకు సంబంధించి పక్కా ప్రణాళికతో హైడ్రా పనిచేస్తుంది. ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం. హైడ్రా పరిరక్షించిన స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటు-ంది. ఆరు చెరువులను పునరుద్ధరిస్తున్నాం, వాటి విస్తీర్ణం రెట్టింపు స్థాయిలో పెరిగింది. రహదారులపై, మూసీలో వృథాగా పోయే నీటిని చెరువుల్లోకి మళ్లిస్తున్నాం. ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలు, నాలాలను పరిరక్షిస్తున్నాం. న్యాయపరమైన సవాళ్లను కూడా అధిగమిస్తూ భూములను కాపాడుతున్నాం.హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆక్రమణలను నివారించడంతో పాటు-.. హైడ్రా రాకముందు నిర్మించుకున్న ఇళ్లకు మినహాయింపు ఇచ్చాం. ప్రభుత్వం హైడ్రాకు ఒక నిర్దిష్టమైన విధానాన్ని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగానే హైడ్రా పనిచేస్తుంది. ఆక్రమణల వెనుక చాలా మంది పెద్దవాళ్లు ఉంటారు. వాళ్లు తప్పించుకోవడానికి పేదలను బుల్డోజర్ల ముందు పెడుతున్నారు. పేదవాళ్ల మీద హైడ్రా పగబట్టిందని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయిస్తున్నారు. రూ.30-40 కోట్ల పార్క్ స్థలాన్ని ఆక్రమించే ధైర్యం పేదవాళ్లకు ఉంటుందా అని, ఇదంతా హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మూసీకి సంబంధం లేకున్నా హైడ్రాకు ముడిపెట్టారు. ఒవైసీ కళాశాల విషయంలో మా నిర్ణయాన్ని స్పష్టంగా చెప్పాం. హైడ్రా ఒక సామాజిక కోణంలో పనిచేస్తుంది. ఒవైసీ కళాశాల 2015-16లో నిర్మించారు. కళాశాల ఉన్న చెరువు ప్రాంతానికి 2016లో ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చారు. సల్కం చెరువుకు తుది నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదు. నగరంలోని 80 శాతం చెరువులకు తుది నోటిఫికేషన్ ఇంకా జారీ చేయలేదు. 140 చెరువులకు మాత్రమే తుది నోటిఫికేషన్ ఇచ్చారు. 540 చెరువులకు పదేళ్ల కిందట ప్రాథమిక నోటిఫికేషన్ మాత్రమే ఇచ్చారు. సల్కం చెరువు నోటిఫికేషన్ ప్రాసెస్‌లో ఉండగా ఎవరికి వారు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. అనధికారిక నిర్మాణాలను తప్పకుండా తొలగిస్తాం. ఒవైసీ కళాశాలపైనే పదే పదే ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఆ కళాశాలపై ఎందుకు అంత ఆసక్తి?ఏ వర్గం కళాశాల అయినా ఒకటే రూల్ వర్తిస్తుంది. సామాజిక కోణంలో కూడా ఆలోచించాలి. హైడ్రా ఏడాది కిందట వచ్చిన సంస్థ.. అంతకు ముందు కట్టిన వాటికి కూడా ఒకటే రూల్ ఉండాల నేది సరైన పద్ధతి కాదని కమిషనర్ రంగనాథ్ అన్నారు.

# పదేళ్లుగా మా బావను వెంటాడుతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ఆ కోవకు చెందినదేనని విమర్శించారు. హరియాణాలోని శికోహ్‌పుర్‌లో భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడినట్లు రాబర్ట్ వాద్రాపై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఈడీ ఇప్పటికే పలుమార్లు ఆయనను విచారించింది. గురువారం ఆయనపై అభియోగ పత్రాన్ని దాఖలు చేసింది. వాద్రా సంస్థ స్కైలైట్ హాస్పిటాలిటీ- ప్రైవేట్ లిమిటెడ్, ఆయనతో సంబంధం ఉన్న సత్యానంద్ యాజీ, కేవల్ సింగ్‌లను, వారి సంస్థ ఓంకారేశ్వర్ ప్రాపర్టీస్ సహా మొత్తం 11 సంస్థల పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ చేర్చింది. వాద్రాకు చెందిన రూ.37.64 కోట్ల విలువైన 43 స్థిరాస్తులను దర్యాప్తు సంస్థ జప్తు చేసినట్లు- సంబంధిత వర్గాలు తెలిపాయి.ఇక, ఈడీ ప్రకారం.. వాద్రా కంపెనీ 2008 ఫిబ్రవరిలో శికోహ్‌పుర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ.7.5 కోట్లుగా పేర్కొంది. నాలుగేళ్ల తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ సంస్థ అయిన డీఎల్‌ఎఫ్‌కు రూ.58 కోట్లకు విక్రయించింది. ఈ లావాదేవీలపై మనీలాండరింగ్ ఆరోపణలొచ్చాయి. ఈ నేపథ్యంలో 2018లో వాద్రా పేరును ఈడీ ఎఫ్ఐఆర్‌లో చేర్చింది. ఆయనతో పాటు- నాటి హరియాణా ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, రియల్ ఎస్టేట్ సంస్థ డీఎల్ఎఫ్, ఓ ప్రాపర్టీ డీలర్ పేరును ప్రస్తావించింది.

# ప్రాజెక్టుల నిర్వహణకు ప్రత్యేక దృష్టి: భట్టి



**హైదరాబాద్,జులై18(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలోని హైడల్ ప్రాజెక్టులన్నింటినీ పర్యవేక్షిస్తున్నామని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రాజెక్టుల ఆధునీకరణ జరగాల్సి ఉందని చెప్పారు. నాగార్జునసాగర్ హైడ్రో పవర్‌ప్లాంట్‌ను భట్టి విక్రమార్క సందర్శించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. ఏడాదిలో 2వేల మెగావాట్ల అధిక విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరుగుతోంది. అంచనాలకు మించి విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. హరిత విప్లవం కోసం కాంగ్రెస్ అనేక ప్రాజెక్టులు నిర్మించింది. ప్రపంచదేశాలకు పంట ఉత్పత్తులు ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ ఎదిగిందని భట్టి విక్రమార్క అన్నారు.

# టిడిపికి అశోక్ గజపతిరాజు రాజీనామా..!



**హైదరాబాద్,జులై18(జర్నలిస్ట్ వార్త):** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఆ పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన పూసపాటి అశోక్ గజపతిరాజు శుక్రవారం ఆ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడితో పాటు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు కూడా పంపించారు. ఈ మేరకు తన రాజీనామాను ఆమోదించాలని ఈ లేఖల్లో అశోక్ గజపతిరాజు పార్టీ అధిష్టానాన్ని కోరారు. తాజాగా గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజును కేంద్రం నియమించింది. దీంతో ఆయన త్వరలో బాధ్యతలు చేపట్టబోతున్నారు. ఈ నేపథ్యంలో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న రాజకీయ పార్టీకి తప్పనిసరిగా రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో అశోక్ తన రాజీనామాను అధికారికంగా సమర్పించారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

మావోలు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురు కాల్పులలో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో శుక్రవారం మధ్యాహ్నం ఈ ఘటన చోటు- చేసుకుంది. మావోయిస్టులు ఉన్నారనే ఇం-టె-లిజెన్స్ సమాచారంతో పోలీసులు అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో మావోలు ప్రతిదాడి చేసేందుకు కాల్పు లు జరిపారు. దీంతో ఇరు వర్గాల పరస్పరం కాల్పులు జరుపుకున్నాయి. ఈ ఘటనలో మృతి చెందిన ఆరుగురు మావోల మృతదేహాలతో పాటు- భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో ఎకె-47, ఎస్ఎల్ఆర్ రైఫిల్స్, కొన్ని పేలుడు పదార్థాలు ఉన్నాయని సీనియర్ పోలీసు అధికారి ఒకరు వెల్లడించారు. ప్రస్తుతం ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు- పోలీసు అధికారులు వెల్లడిం చారు. అబూజ్‌మడ్ అడవుల్లో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న నిఘా సమాచారం మేరకు కేంద్ర బలగాలతో కలిసి రాష్ట్ర పోలీసులు జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో మావోయిస్టులు కాల్పులు జరపగా.. భద్రతా దళాలు ప్రతిస్పం దించాయి. ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగు తోందని, ఇందులో ఆరుగురు మావోయిస్టులు మరణించారని అధికారులు వెల్లడించారు. మృ తులను గుర్తించాల్సి ఉందని, ఆపరేషన్ ముగి సిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్నం రెండు గంటల సమయంలో నగరం మొత్తం మేఘావృత్తం అయింది. కాసేపటికే భారీ వాన కురిసింది. దీంతో ప్రధాన రహదారులన్నీ జలమయం అయ్యాయి. ఫలితంగా రోడ్లపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగరంలోని అన్ని ప్రధాన ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయింది. ఉప్పల్‌లో రోడ్డుపైకి భారీగా వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఉప్పల్ స్టేడియం నుంచి హబ్సిగూడ వరకూ ట్రాఫిక్ నిలిచిపోయింది. యూసుఫ్‌గూడ, కృష్ణానగర్ ప్రాంతాల్లో కొన్ని చోట్ల మ్యాన్‌హోల్స్ తెరుచుకున్నాయి. కాగా, జిహెచ్‌ఎంసి పరిధిలో రాత్రి వరకూ భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. భాగ్యనగర వాసులంతా అప్రమత్తంగా ఉండాల ని హెచ్చరికలు జారీ చేసింది.హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్, మెహదీపట్నం, మణికొండ, టోలిచౌకి, షేక్‌పేట్, గోల్కొండ, అత్తాపూర్, లంగర్‌హౌస్, బంజారాహిల్స్, తార్నాక, ఓయూ, నాచారం, మల్లాపూర్, హబ్సిగూడ, కూకట్‌పల్లి, కేపీహెచ్బీ, నిజాంపేట్, మియాపూర్, మూసాపేట్ సహా బాలానగర్, సనత్‌నగర్, ఎర్రగడ్డలో భారీ వర్షం కురుస్తోంది. అలాగే మాదాపూర్, హై-టె-క్ సిటీ-, కొండాపూర్, శేరిలింగంపల్లి, హకీంపేట్, కంటోన్మెంట్, ఖైరతాబాద్‌లోనూ భారీగా వర్షం పడుతోంది. ఆయా ప్రాంతాల్లో జనం అవస్థలు పడుతున్నారు. మరోవైపు వాహనదారులు తీవ్ర ఇక్కట్లు- పడుతున్నారు. లోతట్టు- ప్రాంతాల్లో ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోగా.. పలువురు మెట్రో పిల్లర్ల కింద తలదాచుకున్నారు. కాగా, వర్షం నేపథ్యంలో అధికారులను జీహెచ్‌ఎంసీ అప్రమత్తం చేసింది. వర్షం తగ్గేంత వరకూ ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు సూచనలు చేసింది. ఇలా ఉండగా, తెలంగాణలో రెండు రోజులపాటు- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. శనివారం వరకూ తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో వానలు కురవనున్నట్లు- వెల్లడించింది. హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, కరీంనగర్, మహబూబ్ నగర్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, రంగారెడ్డి వరంగల్, హనుమకొండ జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. ఆయా జిల్లాల్లో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# మిద్దెపాక ఎల్లమ్మకు నివాళ్పించిన జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి



**వరంగల్/జులై18(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం 43వ డివిజన్ తిమ్మాపురం లో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా (బఎస్ ఐ) సెంట్రల్ కమిటీ మెంబర్ మిద్దెపాక ఎల్లయ్య తల్లి మిద్దెపాక ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం వారి పార్థివదేహానికి అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి పూలమాల వేసి నివాలర్పించారు. ఈ కార్యక్రమంల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల అరుణ్ కుమార్, హనుమకొండ జిల్లా కోశాధికారి మంత్రి చాణక్య, పర్వతగిరి మండల కన్వీనర్ వల్ల%శీ%దాస్ వెంకన్న, సంగెం మండల మెంబర్ ముజ్జిగ అనిల్ రావు,కళా వెంకట్, దాసరి అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మోదుగు సులోచన కుటుంబాన్ని ఆదుకున్న తోటి ఉద్యోగులు



**తల్లాడ/జులై18(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం బసవపురంలో ఇటీవల ఆరోగ్యంతో మృతి చెందిన మోదుగు సులోచన చిత్రపటానికి శుక్రవారం తోటి ఉద్యోగులు ఆశ వర్కర్లు పూలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల యూనియన్ నాయకురాలు తాళ్ళ రాణి మాట్లాడుతూ సులోచన అందరితో కలుపుగోలుగా ఉంటూ తను తీసుకున్న పనిని బాధ్యతతో నిర్వహించేదని ఆమె మరణం వారి కుటుంబానికి ఆశా వర్కర్ల యూనియన్ కు తీరని లోటని అన్నారు సులోచన కుటుంబ సభ్యులకు ఆశ వర్కర్లు జిల్లా మండల స్థాయిల్లో తమ తమ సహాయార్థం మొత్తం కలిపి 18000 రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ నుంచి రమణా నాగమణి శశిరేఖ జ్యోతి వైరా నుండి శైలజ అన్నారు గూడెం నుండి రాణి కృష్ణకుమారి ధనలక్ష్మి అన్నమ్మ తదితరులు పాల్గొన్నారు

# చౌటపల్లి సొసైటీ డైరెక్టర్ ఎర్రబెల్లి నిర్మల అంతిమ యాత్రలో నివాళులు అర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పర్వతగిరి/జూలై18(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామంలో చౌటపల్లి సొసైటీ డైరెక్టర్ కీర్తిశేషులు ఎర్రబెల్లి నిర్మల అనారోగ్యంతో మరణించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విషయం తెలుసుకొని శుక్రవారం అంతిమయాత్రలో పాల్గొని పూలమాలతో నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఎర్రబెల్లి యాదగిరి రావు భర్త, కుమారులు రంజిత్ రావు, విక్రమ్ రావు లను పర్మర్శించి మనోధర్యం చెప్పి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో హసన్పర్తి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి రజని కుమార్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ బోయినపల్లి యుగంధర్ రావు,మాజీ చౌటపల్లి చైర్మన్ గంధం బాలరాజు, మాజీ సర్పంచ్ సంధ్య-నర్సింగం, మసాని వెంకట్ గ్రామ పార్టీ అధ్యక్షులు, బుక్క కుమారస్వామి, గుండారపు సతీష్ రావు, అంజన్ రావు, దుడ్డు మహేందర్, ధర్మయ్య, సంపత్ రావు దేవేందర్ రావు, బంధు మిత్రులు తదితరులు అభిమానులుపాలుగోన్నారు.

# కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షురాలిగా అమల



**నర్సంపేట/జూలై18( జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలిగా శుక్రవారం నకినబోయిన అమల ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు.పట్టణానికి చెందిన అమల గత కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీ లో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.తన పై నమ్మకంతో పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా భాద్యతలు అప్పగించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి ఈసందర్భంగా అమల కృతజ్ఞతలు తెలిపారు. కాగా పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైన అమలను జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కీర్తన, పద్మాబాయ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం

## రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి





**కొత్తగూడెం/జులై18(జర్నలిస్ట్ వార్త):**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని

రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తగూడెం:రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించుకుని హస్తం పార్టీ సత్తా చాటుదామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. కొత్తగూడెంలోని విద్యానగర్ కాలనీ లో గల పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గం లోని చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవి పల్లి, పాల్వంచ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాలకు హాజరై మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్ చార్జ్ గా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిని నియమించినట్లు మంత్రి పొంగులేటి ప్రకటించగా.. కొత్తగూడెం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీలు, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా..ఇలా మన పథకాలన్నింటినీ ప్రజలకు వివరించి చెప్పాలని కోరారు.

**ఖజానాను లూటీ చేసిన గత ప్రభుత్వం..**

పదేళ్లు పాలించిన బీఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను లూటీ చేసిందని, కుంగిన కాళేశ్వరం, దరిద్రపు ధరణి పేరిట ప్రజల సొమ్మునుదుర్వినియోగం చేశారని అన్నారు. ఇచ్చిన హామీలను నిలుపుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులందరికీ నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను అందించామని నియోజకవర్గానికి మరో 1,500 ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు.

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మకం**

దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీ కులగణన చేపట్టి ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా 42శాతం రిజర్వేషన్ ను అమలు చేసి రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని కూడా నెరవేర్చామని రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఓటు బ్యాంక్ ఉందని.. మన సత్తాను చాటి చెబుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంల్లో తూము చౌదరి, పెద్దబాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.రజాక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తి తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే ప్రజా ప్రతినిధుల ఇండ్లు ముట్టడిస్తాం

## వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు



**హనుమకొండ/జూలై18 (జర్నలిస్ట్ వార్త):** విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే ప్రజా ప్రతినిధుల ఇండ్లు ముట్టడిస్తామని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు. వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ కూడలి వద్ద శుక్రవారం గోడపత్రికను ఆవిష్కరించడం ఆవిష్కరించారుఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు స్టాలిన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి భాష బోయిన సంతోష్, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి రాచకొండ రంజిత్, పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షురాలు అనూష,జిల్లా కార్యదర్శి మర్రి మహేష్, ఏఐఎస్బి జిల్లా నాయకులు ఎస్డీ ఫుర్కన్,ఏఐఎఫ్ డిఎస్ రాష్ట్ర కన్వీనర్ మాస్ సావిత్రి.మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తున్నదని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయని అన్నారు. సమస్యల వలయంలో సంక్షేమ హాస్టల్ లో కొట్టుమిట్టాడుతున్నాయని, వర్షాకాలంలో వర్షం కురిస్తే చాలావరకు హాస్టల్ భవనాలు, పాఠశాల భవనాలు నాని కూలిపోయే ప్రమాదం ఉందని వాటిని వెంటనే కూల్చివేసి నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. 8000 కోట్ల పైచిలుకు ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ పెండింగ్ లో ఉండడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే వాటిని విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డిఇఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు ఉచిత బస్సు పాసులంది ఇవ్వాలని, విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్స్ చార్జీలను పెంచాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను కట్టడి చేయాలని పటిష్టమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని అనుమతి లేని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలను సీజ్ చేయాలని కోరారు. ప్రైవేట్ విద్యాసంస్థలలో షూ, టై, బెల్ట్, పాఠ్యపుస్తకాల దందా పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూలై 23 నాడు జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బొజ్జ జ్యోతి, జిల్లా సమితి సభ్యులు సిపతి వినయ్, పిడిఎస్ యు నాయకులు సాయి, అవినాష్ మరో పిడిఎస్ యు నాయకులు కావ్య , గణేష్, వినయ్, వంశీ, మరో పిడిఎస్ యూ నాయకులు ఓరుగంటి హరీష్,ఏఐఎస్బి జిల్లా నాయకులు బుర్ర సంపత్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య**

**కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు**








**ధర్మసాగర్/జులై18(జర్నలిస్ట్ వార్త):**స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలి -బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో సుస్మిత గార్డెన్ లో శుక్రవారం,బీ ఆర్ ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ కర్ర సోమిరెడ్డి అధ్యక్షతన శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య విచ్చేసి మాట్లాడుతూ.ధర్మసాగర్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలను మోసం చేసి కడియం శ్రీహరికి అని అన్నారు.మోసం చేసిన కడియం శ్రీహరి కి తగిన సమయంలో గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా స్టేషన్ఘన్పూర్ ప్రజలు ఉన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ గత 18 నెలలుగా రాష్ట్ర ప్రజలకు,నియోజకవర్గ ప్రజలకు చేసింది శూన్యం,బీ ఆర్ ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలను అమలు చేయడంలో కూడా విఫలం అయింది, అక్కడ రేవంత్ రెడ్డి దోచుకుంటూ ఉంటే, ఇక్కడ కడియం శ్రీహరి దోచుకుంటున్నాడు...ఇక్కడ పక్కనే ఉన్న దేవునురు లో సుమారు 20 ఎకరాల భూమి బినామీల పేరు మీద ఉందని ఆరోపించారు నాకు ఒక్క గంట భూమి లేదు అని అబద్ధం చెప్తున్న కడియం శ్రీహరినీ స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్లు అడిగే హక్కు కేవలం మన బీ ఆర్ ఎస్ పార్టీకే ఉంటుందని అన్నారు.,కాంగ్రెస్ పార్టీ చేసింది శూన్యం.. మనీ ప్రభుత్వం పది సంవత్సరాలలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని, ధర్మసాగర్ మండాలన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు రేపు స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి వెళ్ళినప్పుడు మనం చేసిన పనులు చెప్పుకుంటు, కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలిసేలా ప్రజలకు చెప్పాలని కోరారురాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి ఐక్యంగా పని చేసి ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగిరేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొడ్డు ప్రభుదాస్, మాజీ మండల అధ్యక్షులు మునిగాల రాజు, సోంపల్లి కరుణాకర్, మాజీ ఎంపిటిసి బొడ్డు శోభ చాడ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో అన్ని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**





**భూపాలపల్లి/జూలై18(జర్నలిస్ట్ వార్త):** భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని ఆలయాలను సీజీఎఫ్ నిధులతో అభివృద్ధి చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి మండలం ఆజంనగర్, గొల్లబుద్దారం గ్రామాలల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ఆజంనగర్ గ్రామంలో రూ.10 లక్షలతో శ్రీ శివ కేశవస్వామి దేవాలయంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గొల్లబుద్దారం రూ.50 లక్షలతో శ్రీ రామాలయంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్లబుద్దారంలో మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గంలో అన్ని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. భూపాలపల్లి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పనులను చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం రామాలయంలో ఎమ్మెల్యే మొక్కను నాటి నీరు పోశారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తాం

**-పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ**



**ములుగు/జూలై18(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శుక్రవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్ జెయు) ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ఎన్ యుజె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు పావుశెట్టి శ్రీనివాస్, నాగపురి నాగరాజ్, ములుగు జిల్లా అధ్యక్షులు చల్లగురుగుల రాజు, ప్రధాన కార్యదర్శి సంఘ రంజిత్ కుమార్, ఉపాధ్యక్షులు నాగపురి హరినాథ్ గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు కందికొండ మోహన్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రాము, ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, జాయింట్ సెక్రెటరీ దాడి బిక్షపతి, జనగాం జిల్లా అధ్యక్షుడు యు. నరేందర్, మహబూబ్ బాద్ జిల్లా అధ్యక్షులు ఉదయ్ ధీర్, కార్యదర్శి సతీష్ చారి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, కార్యదర్శి దొమ్మాటి రవి, ఉపాధ్యక్షులు బండారి రాజు. టిఎస్ జెయు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మాట్ల సంపత్, కార్యవర్గ సభ్యులుగా గండ్రాతి విజయాకర్, టిఎస్ జెయు మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తాటికొండ రజిని, ఉపాధ్యక్షురాలుగా పోచంపల్లి రజిత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా యూనియన్ సభ్యులు చల్లూరు మహేందర్ పెండం బిక్షపతి, ధనుంజయ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్లు పాలించినోళ్లు ఒక్క రేషన్ కార్డూ ఇవ్వలేదు

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**





**గణపురం/జూలై18(జర్నలిస్ట్ వార్త):** పదేళ్లు రాష్ట్రాన్ని పాలించినోళ్లు ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డూ ఇవ్వలేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో నిర్వహించిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరీ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన శిలా ఫలకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వేదికపై ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని గత పదేళ్లు పాలించినోళ్లు ఒక్క రేషన్ కార్డూ ఇవ్వకపోగా, పేదలను నిరుపేదలుగా మార్చిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వంకే దక్కుతుందని ఎమ్మెల్యే ఆరోపించారు. పేదలకు కూడా సన్నబియ్యం అందించాలన్న ఉద్దేశంతో దేశంలో ఎక్కడాలేని విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినట్లు ఎమ్మెల్యే వివరించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కాని, ఒక్క కిలో సన్న బియ్యం కాని ఇవ్వలేదన్నారు. అనంతరం కొత్త రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఎమ్మెల్యే మంజూరీ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు

**సామినేని రామ్ అప్పారావు**



**తల్లాడ/జూలై18(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో నార పోగు కృష్ణ దంపతులు కుమారుడు తారక రామ్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సామినేని రామ్ అప్పారావు, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జక్కంపూడి రమేష్, డాక్టర్ రామకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ, నాగులు మేరా, అంజయ్య లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ గా బూడిద రామూర్తి



**రాయపర్తి/జులై18(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన బూడిద రామూర్తి తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా కో కన్వీనర్ గా శుక్రవారం నియమితులయ్యారు. ఈ మేరకు నియమాక పత్రాన్ని అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ సంఘం నియమ నిబంధనలకు కట్టుబడి, సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. నా నియమకానికి సహకరించిన సంఘం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ధర్మసాగర్ మండల కేంద్రంలో విద్య సమీక్ష సమావేశం



**ధర్మసాగర్/జూలై18(జర్నలిస్ట్ వార్త):** ధర్మసాగర్ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు విద్య సమక్ష సమావేశం మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూధర్మసాగర్ మండలంలోని అన్ని పాఠశాలల్లో అన్ని రకాల ఆన్లైన్ పనులు సత్వరమే పూర్తి చేయాలి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, టీచింగ్ లెర్నింగ్ సెంటర్ ప్రాథమిక ,ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభమై నెలన్నర రోజులు గడిచిన సందర్భాన్ని పురస్కరించుకొని "విద్యా సమీక్ష సమావేశం" నిర్వహించారు. పాఠశాలల వారీగా పాఠ్యపుస్తకాలు ,నోట్ పుస్తకాలు, యూనిఫామ్ లు, బేస్ లైన్ పరీక్షలు ,ఫేషియల్ అటెండెన్స్ ,పీఎం పోషణ్ మధ్యాహ్న భోజన స్కీం ఇతర విద్యా సంబంధ అంశాల గూర్చి సమగ్ర సమీక్ష చేశారు. ఇంకనూ వివిధ పాఠశాలల్లో పూర్తికాని ఆన్లైన్ పనులు సత్వరమే పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రకాష్, శ్రీనివాస రెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, నాగేశ్వరి వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్పిసిబ్బంది, సిఆర్పిలు పాల్గొన్నారు.

## మా సభను జయప్రదం చేయండి

**శ్రమశక్తి అవార్డు గ్రహీత బిఎన్ఆర్ కేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్**



**ధర్మసాగర్/జూలై18 (జర్నలిస్ట్ వార్త):** భవన నిర్మాణా రంగాల కార్మిక సంఘం రాష్ట్ర మహా సభ సిద్దిపేట లో ఈనెల 28న నా హైదారబాద్ రోడ్ కు కొండమల్లయ్య గార్డెన్ లో జరుగును . మహాసభను విజయవంతం చేయాలని శ్రమశక్తి అవార్డు గ్రహీత బిఎన్ఆర్ కేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం కర్ణపురంలో కొత్తపల్లి భిక్షపతి గారి అధ్యక్షతన కార్మిక మహా సభ వాల్ పోస్టర్ విడుదల చేశారు. ముఖ్యఅతిథిగా గిన్నారపు మహేందర్ గారు పాల్గొని మాట్లాడుతూ ఈ కార్మిక మహా సభ కు ముఖ్య అతిథిలుగా కార్మిక శాఖ మరియు గనుల శాఖ మంత్రివర్యులు వివేక్ వెంకట్ స్వామి మరియు బీసీ రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ రాష్ట్ర అధ్యక్షులు ధరీపేల్లి చంద్రం వస్తున్నారని అన్నారు. కార్మికులంతా ఏకమై రావాలని అన్నారు మన కార్మిక సమస్యలను మంత్రి వర్యుల దృష్టికి ఈ నెల 28 తారీఖు సోమవారం రోజున తీసుకువెళ్ళి సమస్యల పరిష్కారం కొరకు మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి రసమల్ల కొమురయ్య రాష్ట్ర కార్యదర్శి నల్ల స్వామి జనగామ జిల్లా అధ్యక్షులు తుడి అంజయ్య హన్మకొండ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి భిక్షపతి కరుణపూరం అద్యక్షులు జాన్ గ్రామ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని సుస్మిత కు ఆర్థిక సహాయం



**రాయపర్తి/జులై18(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కిస్టాపురం గ్రామానికి చెందిన గిద్దె సుస్మిత వారణాసి లో ఐఐటి సీటు సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థిని సుస్మిత ను శుక్రవారం కిస్టాపురం గ్రామ పాఠశాల పూర్వ విద్యార్థులు కత్తి సోమయ్య, టీఎన్జీవో హనుమకొండ జిల్లా కార్యదర్శి సోమయ్య,హనుమకొండ జిల్లా సంయుక్త కార్యదర్శి కత్తి రవీందర్ లు ఘనంగా సన్మానించి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గట్టు నర్సింహ చార్యులు,తోట సోమ నర్సయ్య,చందు విష్ణుమూర్తి,కునుసోతు శ్రీను , సజ్జన్,వెంకన్న గౌరరపు దేవేందర్, సంకినేని నవీన్,చౌనబోయిన సమ్మయ్య, గిద్దె సాయిలు, గిద్దె యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

## తొండల గోపవరం గ్రామ పంచాయతీలో కొనసాగుతున్న మూగ జీవాల వేట

**ఫారెస్ట్ అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకొని వైనం**

**ఫీల్డ్ లో లేని మధిర ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్**

**ఫోన్ కాల్ లో స్పందించని ఖమ్మం జిల్లా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్**







**మధిర/జులై18(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం జిల్లా మధిర మండలం తొండల గోపవరం గ్రామ పంచాయతీలో గత కొంత కాలం గా మూగ జీవాల వేట కొనసాగుతుంది. కరెంట్ నీ ఉపయోగించి,లేదా మేటలు,నాటు తుపాకీలు సహాయం తో కొందరు వేట గళ్ళు మూగ జీవాల ప్రాణాలు నిర్ధక్షణ్యం గా ప్రాణాలు బలి చేస్తున్నారు,అడివిజీవలు రక్తం రుచిమరిగిన వేట గాళ్ళు,ఆంధ్రా సరి హద్దు ప్రాంతం అయిన తొండల గోపవరం లో వేట కొనసాగిస్తున్నారు మధిర ఫారెస్ట్ రేంజ్ లో వేట కొనసాగించి మూగ జీవాల ప్రాణాలు తీస్తుంటే సున్నిత మనసు కలిగిన కొందరు వ్యక్తులు ఫారెస్ట్ ఆఫీసర్ లకు సమాచారం అందించిన పట్టించుకోవటం లేదు అని వాపోతున్నారు ఇప్పటికీ అయిన సంబంధిత అధికారులు స్పందించి తొండల గోపవరం శ్మశాన వాటిక దారి నుంచి కొంచం ముందుకు వెళ్లగా పామాయిల్ తోటలో ఉన్న వేటగాళ్లను నిఘా వేసి పట్టుకొని అడవి మూగ జీవాల ప్రాణాలు కాపాడాలి ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ





**మధిర/జూలై18(జర్నలిస్ట్ వార్త):** మధిర మండలంలోని , మడుపల్లి, నిదానపురం, సిద్దినేనిగూడెం గ్రామాల్లోని వివిధ ఎరువుల దుకాణాలను ఏడిఏ మధిర విజయ చంద్ర శుక్రవారం తనిఖీ చేశారు. ఎరువుల డీలర్లు స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్ ,బిల్ బుక్, ఇన్వాయిస్ లను పరిశీలించడం జరిగింది. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలియజేయడం జరిగింది. ఎరువుల డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించవద్దని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని అధిక ధరలకు అమ్మితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## విద్యా సంస్థ యజమాని మృతి పట్ల సంతాపం





**సత్తుపల్లి/జూలై 18(జర్నలిస్ట్ వార్త):** గుంటూరు జిల్లా సత్తెనపల్లి కి చెందిన భవిష్య విద్యాసంస్థల యాజమాని శ్రీధర్ ఆర్థిక ఇబ్బందులచే ఇటీవల కృష్ణా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. శుక్రవారంఆయన మృతి పట్ల సత్తుపల్లి డివిజన్ లోని ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యం సంతాపం తెలిపాయి. 2013లో సత్తెనపల్లిలో భవిష్య విద్యాసంస్థను స్థాపించి వందలాది మందికి విద్యాబుద్ధులు నేర్పిన శ్రీధర్స్వచ్ఛంద సంస్థల బాధ్యుడిగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్థిక ఇబ్బందులచే ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఈఎస్ఐ, పిఎఫ్ తదితర పన్నులు సకాలంలో చెల్లించకపోవడంతో ఇటీవల ఆయన పాఠశాలకు ప్రభుత్వ అధికారులు తాళం వేశారు. ఈ అవమానము భరించలేక శ్రీధర్ ఇటీవల ఇంటి నుంచి వెళ్లి విజయవాడ ప్రకాశం బ్యారేజ్ పైనుంచి కృష్ణా నదిలోకి దూకి చనిపోయారు. సంతాపం తెలిపిన వారిలో ప్రైవేట్ పాఠశాలల సంఘ జిల్లా కార్యదర్శి నాయుడు వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరరావు, సంఘ జిల్లా, డివిజన్ బాధ్యులు లక్కినేని ప్రసాద్ ,ఇస్మాయిల్ , బాలాజీ, చీకటి శ్రీనివాసరావు, ప్రభాకర్ రెడ్డి, పులి శ్రీనివాసరావు ,నాగేందర్ రెడ్డి, ఈశ్వర్ ,శంకర్, కృష్ణారావు ,మురళి తదితరులు ఉన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాలకు వారధులు విద్యార్థులే

**- ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం జయ**





**చెన్నారావుపేట/జూలై18(జర్నలిస్ట్ వార్త):** ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ రోజు ఆషాడమాస గోరింటాకు ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా బాలికలు సంప్రదాయబద్ధంగా గోరింటాకు చేతులకు పెట్టుకుని, పాటలు పాడుతూ, ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు తమ చేతులను సొగసుగా అలంకరించడంలో కళాత్మకతను చూపారు. పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులు ఉత్సవాలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేజావత్ జయ మాట్లాడుతూ, "ఇలాంటి సంప్రదాయ ఉత్సవాల ద్వారా మన సంస్కృతి, విలువలు విద్యార్థులకు తెలియజేయవచ్చని , వారే ముందు తరాలకు వారధులని పేర్కొన్నారు. మన గ్రామీణ జీవితం, సంప్రదాయాలు విద్యార్థులకు తెలియజెప్పడం అవసరం. పాఠశాల వేదికగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారిలో గౌరవ భావన పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు శ్రీరామ్ సునీత, సిహెచ్. మాధవి, కె. మాధవి, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగొని స్వప్న, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర మరియు 6 నుంచి 10వ తరగతి బాలికలు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర మంత్రి సీతక్క





**భూపాలపల్లి/చిట్యాల/జులై18(జర్నలిస్ట్ వార్త):** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం మని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గ్రామీణ అభివృద్ధి శాఖ, సెర్ప్ అధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధ్యక్షతన జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబురాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళల ఆర్థికా భివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. మహిళలు సరికొత్త ఆలోచనలతో నూతన వ్యాపారాలు చేపట్టి అభివృద్ధి చెందాలని సూచించారు. మహిళలు తమ ఆలోచనలను ప్రభుత్వంతో పంచుకోవాలని ఆ ఆలోచనలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని వ్యాపారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలకు పొదుపు సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నామని, ప్రతి ఒక్కరు మహిళా సంఘాలలో సభ్యులుగా ఉండాలని తెలిపారు. మహిళలు లేకుంటే సమాజం లేదని, ఆనాటి తరం ఉక్కు మహిళా ఇందిరమ్మ పాకిస్థాన్ ను గజ గజ వణికించిందని స్పష్టం చేసారు. ఇందిరమ్మ మహిళా సంఘంలో సభ్యులుగా వుండడం వల్ల వడ్డీ లేకుండానే బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పేదరికం వుండొద్దు అంటే మహిళాల చేతిలో ఎప్పుడూ డబ్బులు ఉండాలని భావించిన ప్రభుత్వం రాష్ట్ర రాజధాని శిల్పా రామంలో 300 కోట్లు తో నిర్మించిన స్టాల్ లో మహిళలు తయారు చేసిన వస్తువులను విక్రయించేందుకు దుకాణాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి డబ్బులు ఇచ్చి ఆ ఇంటికి ఓనర్ ను మహిళను చేస్తున్నామని అన్నారు. సంగంలో సభ్యులుగా ఉన్న మహిళ మహిళ మరణిస్తే 2 రుణ. మాఫీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెర్ఫ్ డైరెక్టర్ రజని, అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, డిఆర్డీఓ బాలకృష్ణ, మండల ప్రత్యేక అధికారి వాలియా నాయక్, ఆర్డిఓ రవి,మార్కెట్ కమిటీ చైర్మన్లు శ్రీదేవి, కళ్యాణి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, సింగిలో విండో చైర్మన్లు, ఎంపిడిఓ జయశ్రీ, తహసీల్దార్ ఇమామ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మహేష్ గుండెపోటుతో మృతి







**హుజురాబాద్/జూలై18(జర్నలిస్ట్ వార్త):** కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో విషాదం అలుముకుంది. సీనియర్ పోలీస్ అధికారి గుండెపోటుతో దుర్మరణం చెందారు. పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో పనిచేస్తున్న డి.ఎస్.పి మహేష్ కొద్దిసేపటి క్రితం హుజురాబాద్ లో మరణించారు .కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మహేష్ శుక్రవారం గుండెపోటుకు గురి కావడంతో మృత్యువాత పడ్డారు .ఆయన సతీమణి మాధవి హుజురాబాద్ ఏసిపి గా పనిచేస్తున్నారు. హుజూరాబాద్ నుండి కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్లో విధులు నిర్వర్తించేందుకు వెళుతుంటారు. శుక్రవారం ఉదయం ఒక్కసారిగా అపస్మారక స్థితికి చేరుకున్న డిఎస్పి మహేష్ ను వెంటనే హుజురాబాద్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు .అప్పటికే పరిస్థితి చేయి దాటిపోయిందని గమనించిన హుజూరాబాద్ ఆసుపత్రి డాక్టర్లు గంటకు పైగా సిపిఆర్ చేసిన ఫలితం లేకుండా పోయింది.మహేష్ మరణించినట్టుగా డాక్టర్లు ధ్రువీకరించడంతో మృతదేహాన్ని కరీంనగర్ కు తరలించారు .1995 బ్యాచ్ కు చెందిన మహేష్ వార్త విన్న పోలీసులను ద్విగ్భ్రాంతికి గురి చేసింది.

# దేవాదులపై రాజకీయ రగడ


### నీటి విడుదలకు ఆదేశించిన ఎమ్మెల్యే యశస్విని

### మరునాడే నీటి విడుదల పేరుతో ఎర్రబెల్లి పాదయాత్ర



జనగామ,**జులై18(జర్నలిస్ట్ వార్త):** దేవాదుల నుంచి నీటిని విడుదల చేయడంలో రేవంత్ ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రశ్నించారు. నాలుగు రోజుల్లో దేవాదుల నీటిని విడుదల చేయాలని.. లేదంటే సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిముందు ధర్నా చేస్తానని హెచ్చరించారు. దేవాదుల నుంచి నీటిని విడుదల చేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ క్రమంలో పాలకుర్తి మండలం మాదాపురం దంతాలతండా నుంచి పాదయాత్రని శుక్రవారం ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు. పాదయాత్రలో రైతులతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ రైతుల పక్షానా పోరాడుతోందని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకి మేలు చేసిందని ఎర్రబెల్లి దయాకర్‌రావు చెప్పుకొచ్చారు. కాగా.. పాలకుర్తిలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. దేవాదుల నుంచి నీటి విడుదలపై అధికార, ప్రతిపక్షాల మధ్య వాటర్ వార్ కొనసాగుతోంది. దేవాదుల నీటిపై కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీల మధ్య రాజకీయ రగడ రాజుకుంది. దేవాదుల నీటి విడుదలపై ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు మధ్య దేవాదుల నీటి పంచాయతీ రగులుతోంది. దేవాదుల నీటి విడుదలపై గురువారం అధికారులతో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సమావేశం అయ్యారు. నీటిని విడుదల చేయాలని అధికారులను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆదేశించారు. ఈ క్రమంలోనే ఎర్రబెల్లి దయాకర్‌రావు పాదయాత్ర చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పేదలకు లబ్ది చేకూరుస్తున్నాం





**హుజురాబాద్/జూలై18(జర్నలిస్ట్ వార్త):**జనాల సమస్యలు పట్టించుకోవడానికి సమయం లేదు కానీ,నాపై కన్ను పెడితే ఏకే 47 గన్ను అవుతానని సోషల్ మీడియాలో రీల్స్ చేసుకుంటూ,ఆ గన్ను ప్రజలపై గురి పెట్టడానికి తిరుగుతున్నాడని కౌశిక్ రెడ్డిపై మండిపడ్డారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.శుక్రవారం నాడు జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.జమ్మికుంట మండలానికి సంబంధించి 17 చెక్కులు,పట్టణానికి 18,వీణవంక మండలానికి సంబంధించి 26 మందికి 23 లక్షల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు వెంటనే బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని కోరారు.అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పదేళ్ళలో చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లో చేసి చూపెట్టామని,పదేళ్ళు అధికారంలో ఉండి రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే హుజురాబాద్ నియోజవర్గానికి నూతనంగా 8,700 రేషన్ కార్డులు ఇచ్చామని,12 వేల మందికి రేషన్ కార్డులో నెంబర్ ఆడిషన్స్ ఇచ్చామని ఇది ప్రజా ప్రభుత్వమని అన్నారు.కాంగ్రెస్ పాలనలో రైతు భరోసా,రైతు రుణమాఫీ,సన్నవడ్లకు బోనస్,సన్నబియ్యం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం లాంటివి పథకాలు ప్రవేశపెట్టమని ఇది చరిత్ర మరువని నిజం అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు కౌశిక్ రెడ్డిపై కక్ష్యపూరితంగా వ్యవహరించలేదని తన ప్రవర్తన వలన కేసులు అవుతున్నాయని,కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ లో ఉన్నప్పుడే టిఆర్ఎస్ పార్టీ కేసులు పెట్టారని గుర్తు చేశారు.

**సీఎం రేవంత్ రెడ్డి అంటే కౌశిక్ రెడ్డికి భయం.**

సీఎం రేవంత్ రెడ్డి అంటే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి భయమని అందుకే సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చే సమయంలో రేవంత్ రెడ్డి ఫోటో తీసి పంపిణీ చేస్తున్నారని, ప్రోటోకాల్, ప్రోటోకాల్ అని చెప్పుకుంటూ తిరిగే కౌశిక్ రెడ్డికి సీఎం ఫోటో లేకుండా చెక్కుల పంపిణీ చేయడం ప్రోటోకాల్ ఆ అని ప్రశ్నించారు?.సమయానికి చెక్కులు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడని,వచ్చిన చెక్కులను ఎందుకు దాచిపెట్టుకుంటున్నాడనీ, ఏం నొప్పి వస్తుందని ప్రశ్నించారు.లబ్ధిదారులను ఇబ్బంది పెట్టొద్దని చెక్కులు వచ్చిన వెంటనే అందజేయాలని అధికారులకు సూచించారు.

# పేరెంట్స్ కమిటీ చైర్మన్ గా గోగుల లావణ్య

## వైస్ చైర్మన్ గా ఐలపాక స్వప్న







**వరంగల్/జులై18(జర్నలిస్ట్ వార్త):**వరంగల్ జిల్లాపర్వతగిరి మండల కేంద్రంలోని పీఎం శ్రీ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపల్ పి అపర్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజాస్వామ్యం పద్ధతి ప్రకారం పేరెంట్స్ అందరితో ఓటింగ్ ఏర్పాటు చెయ్యగా నూతన పేరెంట్స్ కమిటీ చైర్మన్ గా గోగుల లావణ్య, వైస్ చైర్మన్ గా ఐలపాక స్వప్న గెలుపొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు గురుకుల బాలికల పాఠశాల, కళాశాల అభివృద్ధి కోసం పాటు పడుతామణి తెలిపారు. ఈ కార్యక్రమంల్లో పేరెంట్స్ కమిటీ గౌరవ అధ్యక్షులుగా, ఇల్లందుల రాణి, గౌరవ అధ్యక్షులుగా వేల్పుల కుమారస్వామి, నూతన పేరెంట్స్ కమిటీ సభ్యులుగా మాంకల యాదగిరి, మేకరి మల్కార్జున్, మాదాషి కృష్ణ, బిర్రు కరుణాకర్, ముజ్జిగా అనిల్ రావ్, సింగారం గోపాల్, తనుగుల శ్రీవిద్య, వేల్పుల, శ్రీలత,బండార్ రాజు, ఎన్ రాజు, జన్ను కుమార్ స్వామి, కొత్తూరు రాజు, అరూరి అశోక్, జి. స్వప్న, జి. గౌతమి, జె. రజిత, బి. మౌనిక, బీ. మమత, పి. ప్రభావతి, టి. సంధ్యారాణి, కె. అనుష, కె. శిరీష, ఎం. రమ్య, కె. స్రవంతి, కవిత, కే వైష్ణవి, ఎన్. స్వప్న, ఎన్ సునీత, కే యాకయ్య, బి రాజు, సరోజ, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాచార భవన్‌లో బోనాల ఉత్సవాలు

### పాల్గొని పూజలుచేసిన కమిషనర్ తదితరులు



హైదరాబాద్,**జులై18(జర్నలిస్ట్ వార్త):** మాసబ్ ట్యాంక్ సమాచార పౌర సంబంధాల శాఖ సమాచార భవన్ లో బోనాల ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సమాచార శాఖ ఉద్యోగుల కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్సవ ఊరేగింపులు, బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. సమాచార భవన్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో బోనాల సంబరాలు జరిగాయి. సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ సి.హెచ్.ప్రియాంక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం ఊరేగింపులో డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శనలతో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో సమాచార శాఖ సంచాలకులు ఎల్.ఎల్.ఆర్. కిషోర్ బాబు, అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్, జాయింట్ డైరెక్టర్లు డి.శ్రీనివాస్, కె.వెంకటరమణ, సమాచార శాఖ మాజీ డైరెక్టర్ సుభాష్ గౌడ్, రాధాకిషన్, డిప్యూటి డైరెక్టర్లు యం.మధుసూధన్, సి.రాజారెడ్డి, జి.ప్రసాద్ రావు, కె.వి.సురేష్, జయ రామ్మూర్తి, సహాయ సంచాలకులు ప్రణీత్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, బిమల్ దేవ్, నర్సింహా గౌడ్, అకౌంట్స్ ఆఫీసర్లు పద్మ, హేమ, అనిల్, జితేందర్ , దుర్గప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

# ఔటర్‌పై లారీని ఢీకొన్న కారు

## ప్రమాదంలో ఐదురుగు దుర్మరణం





హైదరాబాద్,**జులై18(జర్నలిస్ట్ వార్త):** రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర ప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున 3గంటల సమయంలో లారీని వెనుక నుంచి కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు చనిపోయారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు కారులో చిక్కుకుపోయిన మృతదేహాలను బయటకు తీశారు. మృతులను మాలోత్ చందులాల్ (29), గుగులోత్ జనార్దన్ (50), కావలి బాలరాజు (40), జాడ కృష్ణ, దాసరి భాస్కరరావుగా గుర్తించారు